**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ. 15.02.2026** **సమయం. 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఈ సంవత్సరం - కేంద్ర బడ్జెట్ భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్షను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం నగరాలను దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదక శక్తిగా మారుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
3. దేశంలో తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు గాంధీనగర్‌లో ప్రారంభించారు.
4. ఈ రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

.......................................................

**PM INTERVIEW-PTI**

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ - భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్షను ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, మోదీ వాణిజ్య ఒప్పందాల గురించి మాట్లాడుతూ, రాజకీయ స్థిరత్వం రాజకీయ అంచనా భారతదేశంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ధరించాయని వ్యాఖ్యానించారు. పటిష్టమైన తయారీ, సేవలు, MSMEలు - వాణిజ్య ఒప్పందాలను చర్చించడానికి వీలు కల్పించాయని అన్నారు. భారతదేశం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు వస్త్ర, తోలు, రసాయనాలు, హస్తకళలు, ఇతర రంగాలలో MSMEలకు మార్కెట్ ను విస్తరించడానికి రూపొందించబడ్డాయి అని పునరుద్ఘటించారు. తదుపరి దశ ఆర్థిక పరివర్తనకు ప్రైవేట్ రంగం

కీలకమని అంటూ ప్రధానమంత్రి ఈ రంగం లాభాలను ఆర్జించడం పై దృష్టి పెట్టాలని పరిశోధన అభివృద్ధి సరఫరా లలో పెట్టుబడులు పెట్టాలని అన్నారు.

.........NSD

**PM-URBAN CHALLENGE FUND**

లక్ష కోట్ల రూపాయల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (UCF)ను కేబినెట్ ఆవదించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం ప్రకటించారు. సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో, ఈ నిధి మార్కెట్ ఫైనాన్స్, ప్రైవేట్ భాగస్వామ్యం పౌరులు కేంద్రంగా అమలయ్యే సంస్కరణలను వినియోగించి, ఉన్నత ప్రమాణాల పట్టణ మౌలిక వసతులను అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నగరాలను దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్రం ఆధ్వర్యంలో అమలయ్యే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (UCF)కు మొత్తం ఒక లక్ష కోట్ల రూపాయల కేంద్ర సహాయం అందిస్తారు. దృఢమైన, ఉత్పాదక, సమగ్ర వాతావరణ మార్పులకు స్పందించే నగరాలను నిర్మించడం ద్వారా దేశ ఆర్థిక వృద్ధి తదుపరి దశకు పునాది వేయడం ఈ నిధి లక్ష్యం.

ప్రాజెక్టులకు వనరులు సమకూర్చేందుకు అనుకూలంగా మార్చడం. రుణదాతలు, ప్రైవేట్ భాగస్వాముల కోసం రిస్క్ తగ్గించడం ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విధంగా UCF రూపకల్పన చేశారు. ఈ నిధి ప్రాజెక్టు వ్యయంలో గరిష్ఠంగా 25 శాతం వరకు మద్దతు ఇస్తుంది. అయితే, కనీసం 50 శాతం ప్రాజెక్టు వ్యయం మార్కెట్ వనరుల ద్వారా సమీకరించాలి, దీని ద్వారా ప్రైవేట్ భాగస్వామ్యానికి స్పష్టమైన మార్గం సుగమం చేస్తారు.ఈ నిధి ఆర్థిక సంవత్సరం 2025-26 నుండి 2030-31 వరకు అమల్లో ఉంటుంది. అవసరమైతే అమలు గడువును 2033-34 ఆర్థిక సంవత్సరానికి పొడిగించవచ్చు. ఈ నిర్ణయం వల్ల రాబోయే ఐదేళ్లలో పట్టణ రంగంలో మొత్తం నాలుగు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని, ఖర్చు చస్తారని ప్రధానమంత్రి చెప్పారు. ప్రభుత్వం 'పీఎం రాహత్' (రోడ్

యాక్సిడెంట్ విక్టిమ్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్మెంట్) పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఈ పథకం కింద, ఏ రహదారిలోనైనా ప్రమాదానికి గురైన అర్హులైన ప్రతి బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుండి ఏడు రోజులపాటు గరిష్ఠంగా ఒక్కొక్కరికి ఒక లక్ష యాభై వేల రూపాయల వరకు క్యాష్‌లెస్ వైద్యం అందిస్తారు. రోడ్డు ప్రమాదం తర్వాత తక్షణ వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోకూడదనే ప్రభుత్వ సంకల్పాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తుందని రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది. ఆసుపత్రులకు చెల్లింపులు మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా తిరిగి జరుపుతారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

......NSD

**AMIT SHAH**

దేశంలో తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు గాంధీనగర్‌లో ప్రారంభించారు. గుజరాత్ ప్రభుత్వం చేపట్టిన ఈ డిజిటల్ కరెన్సీ కార్యక్రమం ద్వారా ఆహార ధాన్యాల పంపిణీని మరింత పారదర్శకంగా, లీకేజీలు లేకుండా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రెయిన్ ఏటీఎంలు ప్రత్యేక పోషకాహార ప్రచార కార్యక్రమాలు కూడా చేపడతారు. రాష్ట్ర ఆహార భద్రతా వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రారంభిస్తున్నారు.

......NSD

**SHIVRAJ-CONGRESS:**

కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను విస్మరిస్తోందని కేంద్ర మంత్రి Shivraj Singh Chouhan ఆరోపించారు. దేశంలో గణనీయమైన ఆర్థిక అవకాశాలు ఉండగా, కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అసత్య ప్రచారం, అయోమయం సృష్టించడంలో నిమగ్నమై ఉండడం దురదృష్టకరమని ఆయన అన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ ని జాగ్రత్తగా గమనిస్తున్నాయని చౌహాన్ చెప్పారు.

.......NSD

## JAISHANKAR MUNICH

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు జర్మనీలో మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ చైర్మన్ వోల్ఫ్‌గ్యాంగ్ ఇస్చింగర్‌తో సమావేశమయ్యారు. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ 2026 పరస్పరం అభిప్రాయాలు పంచుకోవటానికి మంచి అవకాశాన్ని అందించిందని సామాజిక మాధ్యమంలో డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. అలాగే రొమేనియ విదేశాంగ మంత్రి ఓనా-సిల్వియా స్యోయును కూడా కలుసుకున్నారు. ఇద్దరు మంత్రులు భారతదేశం-రొమేనియా ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించారు.

.......NSD

## PREZ-VP-PM-MAHASHIVRATRI

ఈ రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి తన సందేశంలో, శివకృప దేశ ప్రజలందరిపై ఉండాలని, భారత్ అభివృద్ధి మార్గంలో నిరంతరం ముందుకు సాగాలని ప్రార్థించారు. ఉపరాష్ట్రపతి కాశీ నుండి రామేశ్వరం వరకు ఈ పవిత్ర పండుగ దేశం శాశ్వత అవిచ్ఛిన్న ఆధ్యాత్మిక సంప్రదాయానికి అనంత ప్రతీకగా నిలుస్తుందని సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. మహదేవుడు పార్వతి దేవి ఆశీర్వాదాలతో దేశ ప్రజలకు సంతోషం, సమృద్ధి మంచి ఆరోగ్యం కలగాలని రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి తన సందేశంలో, భగవంతుడి ఆశీర్వాదాలు దేశ ప్రజలందరికీ లభించాలని, దేశం సమృద్ధి శిఖరాగ్రాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా మహాశివరాత్రి పవిత్ర సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మహాశివరాత్రిని విశ్వాసం, తపస్సు ఆత్మపరిశీలనకు ప్రతీకగా అభివర్ణించారు. ఈ పండుగ శివుడి అపార కరుణ, త్యాగం, నియమం సంకల్పబలాన్ని

ప్రజలకు గుర్తుచేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మహాదేవుడు దేశ ప్రజలందరికీ ఆనందం, శాంతి సమృద్ధిని ప్రసాదించాలని ప్రార్థించారు.

...........NSD

**మహిళల టీ 20**

బ్యాంకాక్ వేదికగా జరిగిన మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టీ20 టోర్నీలో భారత్ పాక్‌పై ఘన విజయం సాధించింది. ఇవాళ జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో టీమిండియా పాక్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్‌ను భారత బౌలర్లు 18.5 ఓవర్లలో, 93 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని భారత బ్యాటర్లు 10.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించారు.

........డెస్క్

**TRIPTI** **EP I** **15.2.26**

**PM INTERVIEW-PTI**

Prime Minister Narendra Modi today said this year's Union Budget reflects India's yearning to become developed nation. In an interview to a news agency, Mr Modi said the Budget is not a 'now or never' moment born out of compulsion but a 'we are ready' moment born out of preparation and inspiration. On the trade deals being done by India, Prime Minister remarked that political stability and political predictability have restored investor confidence in India. He added that stronger manufacturing, services, and MSMEs have enabled India to negotiate trade pacts from a position of strength. He highlighted that India's Free Trade Agreements are designed to expand market access for MSMEs in textile, leather, chemicals, handicrafts, gems and other sectors.

Mr Modi criticised UPA government alleging that their economic mismanagement left India unable to negotiate from a position of confidence. He further stated that reform is the commitment of his government and this has been demonstrated in letter and spirit.